# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 06-12-2025 పేజీలు : 8




వరంగల్,డిసెంబర్5: ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు.




# రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా

# ఢిల్లీ వెళతా

- ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా..
- నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత
- నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది
- నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు

8 లో..




## ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకం

-ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు

- మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం



4

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

## చెన్నారావుపేట సర్పంచ్ బరిలో కంది

**ఎన్నికల విధులు చాలా కీలకం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, సాఫీగా ఎన్నికలు జరగాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 ( ప్రజాజ్యోతి) :** ఎన్నికల విధులు చాలా కీలకమని స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, సాఫీగా ఎన్నికలు జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఓటరు లిస్ట్ లో ఉన్న వారు మాత్రమే ఓటు వేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా స్టేజ్ 2 ఆర్.ఓ లకు శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ మీద శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ఓటు రాకుండా ఓటరు వచ్చినప్పుడు వారి ఓటర్ గుర్తింపు కార్డును నిషితంగా పరిశీలించి ఓటరు జాబితాతో సరి పోల్చుకున్నాకనే తదుపరి ప్రక్రియకి అనుమతించాలన్నారు. ఎజెంట్ల ఆమోదం పొందిన తర్వాతనే ఓటింగ్ ప్రక్రియని కొనసాగించాలన్నారు. ఎన్నికల విధిలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పేపర్లను పంపించాలాన్నారు. పోలింగ్ కి రెండు రోజుల ముందే పోస్టల్ బ్యాలట్ ని వినియోగించడానికి అవకాశం కల్పించామన్నారు. సంబంధిత ఎంపీడీఓ కార్యాలయం లో పోస్టల్ బ్యాలట్ ఫిసిలిటెయేషన్ కేంద్రం ను ఏర్పాటు చేశామని ఓటరుగా నమోదు అయిన మండలంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేసారన్నారు. సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత మండలాల ఎంపీడీఓ ని సంప్రదించలన్నారు. పోలింగ్ స్టేషన్లను100 శాతం తనిఖీ చేయాలన్నారు. సంబంధిత ఎంపిడిఓ, సహాయ జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో గ్రామ పంచాయతీకి కేటాయించిన పోలింగ్ సిబ్బందికి శిక్షణను నిర్వహించాలాన్నారు. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, సాఫీగా ఎన్నికలు జరిగేలా చూడలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్ధుల రోజువారి ఎన్నికల ఖర్చు వివరాలను తనిఖీ చేసి వారు ఖర్చు వివరాలు సమర్పించడంలో విఫలమైనట్లయితే, వారికి నోటీసులను జారీ చేయలన్నారు. మండల స్థాయి పంపిణీ కేంద్రం నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల పదవులకు ఎన్నిక నిర్వహణకు అవసరమైన పూర్తి పోలింగు సామాగ్రిని స్వీకరించి, సంబంధిత ప్రిసైడింగు అధికారికి అందించాలాన్నారు. ఓటర్లకు ఫోటో ఓటరు స్లిప్పులను జారీ చేయలన్నారు. పోలింగ్ ను సమర్ధవంతంగా పర్యవేక్షించి ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారికి నివేదికలను సరిగ్గా పంపించాలాన్నారు. ఓట్లను లెక్కించడం. సంబంధిత ఎంపిడిఓ సహాయంతో అధికారిక ఎన్నికల ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్ "%ంవవ్.స్త్రశీజ.ఱఅ%" లోని ఎలక్షన్ ప్రోసెస్ మాడ్యూల్ నందు అప్ లోడ్ చేయలన్నారు. ఎంపికైన అభ్యర్ధులకు ఎన్నికల ధృవపత్రాలను జారీ చేయడం, వినియోగించిన, వినియోగించని బ్యాలెట్ పేపర్లతో కూడిన సీలు చేసినటువంటి కవర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర స్టేషనరీని అప్పగించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురి షా, డి ఆర్డీ ఓ వసంత, మాస్టర్ ట్రైనర్ లు మెరుగు రామరాజు, నరసింహ మూర్తి, సురేందర్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు వీరారెడ్డి మనవన్ని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



**చెన్నారావుపేట డిసెంబర్5( ప్రజా జ్యోతి):**నెక్కొండ మండలంలోని పెద్ద కొర్పోల్ గ్రామ వాస్తవ్యులు కట్ల రాజు కీర్తి రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు మాణిక్ రెడ్డి మొదటి పుట్టినరోజు నీ ఆశీర్వదించిన అమీనాబాద్ బి ఆర్ ఎస్ నాయకులుఈ కార్ర్యమంలో అమీనాబాద్ సొసైటీ ఛైర్మన్ మురహరి రవి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, మాజీ ఎంపీటీసీ కడారి సాయిలు, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మూడుసు శ్రీకాంత్,సొసైటీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య మరియు నాయకులు పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. లింగాలఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలో ఎంపిక చేసిన 30 మంది "కృషి సఖీల" శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, రైతులు, స్వయం సహాయక సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం అనేది రసాయన రహిత వ్యవసాయ విధానం తో కూడుకొని ఉండడం వల్ల అనారోగ్య సమస్యలు రావన్నారు. ఇది పశువులను (ప్రత్యేకంగా దేశవాలి ఆవు జాతులను) సమగ్రంగా ఉపయోగించుకుని, రైతు పొలంలోనే తయారు చేసే జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, దశపర్ణి వంటి జీవ పదార్థాలను వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చున్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయాన్నారు. అధిక రసాయన వినియోగం కారణంగా మట్టి సారవంతత తగ్గడం, నీటి కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్నాయాన్నారు. రైతు ఖర్చులను తగ్గిస్తూ, పర్యావరణానికి హితంగా ఉండే సహజ వ్యవసాయన్ని జాతీయ సహజ వ్యవసాయ మిషన్, భారత ప్రభుత్వం జాతీయ సహజ వ్యవసాయ మిషన్ను దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని ఇందులో భాగం గా జనగామ జిల్లాలో 12 మండలాల్లో 15 క్లస్టర్లు ఎంపిక అయ్యాయన్నారు. రైతు నుండి రైతుకి ద్వారా విస్తరణ శిక్షణ వ్యవస్థ కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, స్థానిక సహజ వ్యవసాయ సంస్థలు, శిక్షణ కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. జిల్లాలో ఎం.ఏ.ఆర్. ఐ స్వచ్ఛంద సంస్థ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని, రైతు మాస్టర్ ట్రైనర్లు ఎంపిక చేసి, వారు ఇతర రైతులకు శిక్షణ ఇస్తారన్నారు. జనగాం జిల్లాలో ఎంపిక చేసిన 15 క్లస్టర్లలో రైతుల వివరాలు సేకరించి, సంబంధిత రైతుల పొలాల మట్టి నమూనాలను మట్టి పరీక్ష కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు. సహజ వ్యసాయ%శీ% ద్వార పండించిన కూరగాయలను, ఇతర పంటల ఉత్పత్తులకు మార్కెట్ సహకారం అందించటానికి కలెక్టరేట్ కార్యాలయంలో స్టాల్ ఏర్పాటు కు అవకాశం కల్పిస్తామన్నారు. శిక్షణ కార్యక్రమం ప్రారంబానికి ముందు మైలారం వెంకన్న అనే రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో చేపడుతున్న వాన పాముల ఎరువుల తయారి, వర్మి వాష్ ప్రకృయని కలెక్టర్ పరిశీలించారు. బయో చార్ తయారి విధానం సందర్శించి తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతలను పొలం గట్ల వెంబడి బయో చార్ తో అనుసందించి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దేశవాళి ఆవుల పేడ గోమూత్రం ద్వార తయారు చేయబడిన బిజమృతం, జివమృతం, ఆకుల కాషాయం మజ్జిగతో తయారు చేసిన శిలీంద్ర నాశకలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ.ఆర్.ఐ సంస్థ ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట సర్పంచ్ బరిలో కంది శ్వేత ప్రజాసేవకై సాఫ్ట్వేర్ ఉద్యోగం త్యాగం



**చెన్నారావుపేట డిసెంబర్5( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కంది కృష్ణ చైతన్య రెడ్డి సతీమణి కంది శ్వేత, స్థానిక ఎన్నికల సమరంలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ ఎమ్మెస్ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసి ఈ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేశారు.కంది శ్వేత, కృష్ణ చైతన్య రెడ్డి దంపతులు 2020 నుంచీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటున్నారు. ముఖ్యంగా, కృష్ణ చైతన్య రెడ్డి తన సొంత ఖర్చులతో నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వడం. ఆర్థికంగా ఆదుకోవడం ద్వారా ప్రజల మన్ననలు పొందారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే ఈ కుటుంబం, గ్రామాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వీరిని సర్పంచ్గా గెలిపిస్తే గ్రామాభివృద్ధి జరుగుతుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.శుక్రవారం రోజు నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కంది శ్వేత మాట్లాడుతూ..ప్రజలు ఇన్ని రోజులు మమ్మల్ని, మా కుటుంబాన్ని ఆదరించారు. నాపై నమ్మకంతో నన్ను గెలిపిస్తే, ప్రజాసేవకై, గ్రామాభివృద్ధికై ఎల్లప్పుడూ ముందుండి పనిచేసి చూపిస్తాను అని హామీ ఇచ్చారు.

## రాయపర్తి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ



**రాయపర్తి డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలమలోబీఆర్ఎస్ పార్టీకే భారీ ఎదురు దెబ్బ తగిలింది. కొలనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి సహా పలువురు కీలక నేతలు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరిక.రాయపర్తి మండల రాజకీయాల్లో సంచలనాత్మక పరిణామం చోటుచేసుకుంది. కొలనపల్లి పీ ఏ సి ఏ స్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ, అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో వెంకట్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వెంకట్ రెడ్డి గారి చేరికతో పాటు గ్రామంలోని మరికొందరు ప్రముఖ నాయకులు కూడా బీఆర్ఎస్ పార్టీకే భారీ దెబ్బతీశారు. వారిలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు, గ్రామ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మహేష్, గ్రామ పెద్దలు కొమ్ము కుమారస్వామి, యూత్ ప్రధాన కార్యదర్శి హరీష్, వంటి నాయకులు కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెబుతూ కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు.ఈ చేరికలతో రాయపర్తి మండల కాంగ్రెస్ శక్తివంతమవడంతోపాటు, స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం పడనుంది. గ్రామాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తామని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు.ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు మార్పును ఇష్టపడుతున్నారు. గ్రామ స్థాయి దగ్గర నుంచే కాంగ్రెస్ పార్టీకే ప్రజాభిమాత్వం పెరుగుతోంది. నైతిక విలువలు, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే నాయకులు మా పార్టీలోకి రావడం ఆనందదాయకం అని పేర్కొన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ఈ చేరికలు కాంగ్రెస్‌కు బలాన్ని చేకూర్చనున్నాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుందురు రాంబాబు గారు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు గారు, తదితరులు, పాల్గొన్నారు.

# మల్లయ్యపల్లిలో దూసుకు పోతున్న సర్పంచ్ అభ్యర్థి జటోత్ గణేష్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన జాటోత్ గణేష్ సర్పంచ్ ఎన్నికలలో పోటీలో ఉండి ప్రచారంలో దూసుకుపోతున్నారు.గత సర్పంచ్ ఎన్నికలలో ఒకే ఒక ఓటుతో ఓడిపోవడం జరిగింది.అయినప్పటికీ అది నైతిక విజయంగా గ్రామస్తులు ప్రకటించి వచ్చే సర్పంచ్ ఎన్నికలలో తప్పకుండా గణేష్ కే ఓటు వేస్తామని తెలుపడం జరిగింది.ప్రస్తుతం మల్లయ్యపల్లిలో జనరల్ రిజర్వేషన్ రాగా ఊరు పెద్ద మనుషులు గ్రామస్తులు బలపరిచిన అభ్యర్థిగా జాటోత్ గణేష్ ప్రచారం నిర్వహిస్తున్నారు.గతంలో ఒకే ఒక ఓటుతో ఓడిపోవడంతో అదే సాను భూతి గ్రామంలో ఉందని,గత సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి ఆర్థికంగా నష్టపోయిన అభ్యర్థిగా ప్రజలలో సానుభూతి ఉంది.దీంతో గ్రామస్తులు గణేష్ గెలుపు ఖాయమని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి 6గురు అభ్యర్థులు నామినేషన్ వేయగా గ్రామస్తులు,ఊరు పెద్ద మనుషుల సహకారంతో పోటీలో నిలబడ్డానని గణేష్ మీడియాతో తెలిపారు.ఈ మేరకు జాటోత్ గణేష్ మాట్లాడుతూ..గత సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి ఆర్థికంగా నష్టపోయానని, ఈసారి గ్రామస్తులు నాకు సహకరించి నన్ను సర్పంచ్ గా గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సర్పంచ్ అభ్యర్థిపై హైకోర్టులో పిటిషన్

**- అధికారులకు నోటీసులు జారీ అయినట్లు సమాచారం**

**- స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతోనే హైకోర్టును ఆశ్రయించిన మధుకర్**



IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
(Special Original Jurisdiction)
W.P. No. OF 2025
Between:
Veeraboina Madhukar S/o Veeraboina Mallaiah, Aged about 37 years, Occ: Agriculture and Contesting candidate Sarpanch of Yellareddypalli Grampanchayath, Venkatapur Mandal, Mulugu district Telangana-506352 ...Petitioner
AND
1. The State of Telangana, Rep. by its Principal Secretary, Panchayatraj & Rural Development Department, Secretariat Buildings, Hyderabad.
2. District Collector, Mulugu District, Mulugu
3. District Panchayath Officer, Mulugu District, Mulugu
4. The Returning officer/ Mandal Development Officer, Venkatapur Mandal, Mulugu district.
5. The Revenue Divisional Officer, Mulugu division, Mulugu District, Telangana State.
6. Telangana State Election Commission 1st Floor DTCP building Opp. PTI Building, AC guards Hyderabad, Telangana
7. Bashaboini Poshalu S/o Mallaiah Aged about 43 years, Occ: Agriculture R/o Yellareddypalli Grampanchayath, Venkatapur Mandal, Mulugu district ...Respondents

**వెంకటాపూర్ డిసెంబర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన పోషాలు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాడు. అయితే పోషాలుకు పదికి పైగా కేసులు ఉన్నప్పటికి తనపై ఎలాంటి కేసులు లేవని నామినేషన్ పత్రం లోని సెల్ఫ్ డిక్లరేషన్ లో నింపాడు.ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన మధుకర్ ముందుగా స్థానిక ఆర్ఓతో పాటు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా పోషాలుపై ఉన్న కేసుల వివరాలతో ఉన్న ఎఫ్ఐర్ కాపీలను సైతం అధికారులకు అందజేశాడు. అయినప్పటికీ ఆర్ఓతోపాటు స్థానిక ఎన్నికల అధికారులు నిర్లక్ష్యంగా వివరించడంతో మధుకర్ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది.ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషన్ తోపాటు ములుగు జిల్లా కలెక్టర్ కు,జిల్లా పంచాయతీ అధికారికి, ములుగు ఆర్డీఓకు,బు వెంకటాపూర్ ఎంపిడిఓకు, ఆర్ఓకు హైకోర్టు నుండి నోటీసులు జారీ అయినట్లు సమాచారం.స్థానిక ఎన్నికల అధికారులు పట్టించుకోక పోవడం మూలంగానే తాను హైకోర్టును ఆశ్రయించినట్లు సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన మధుకర్ తెలిపారు.

# జల్లి సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా మహమ్మద్ సుభాన్ నామినేషన్



**చెన్నారావుపేట డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి ) :** చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి మహమ్మద్ సుభాన్ శుక్రవారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మండల ఫర్టిలైజర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు అయిన సుభాన్, తన కుమారునితో కలిసి జల్లి గ్రామ పంచాయతీ ఆఫీస్ వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా సుభాన్ మాట్లాడుతూ..తన తండ్రి మహమ్మద్ యాకూబ్ (వీఆర్ఏ) 35 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో గ్రామానికి సేవలందించారని గుర్తు చేశారు. గతంలో ఆరుగురు సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. తాను గతంలో ఆరో వార్డుసభ్యుడిగాపోటీ చేసి ఓడిపోయానని, ఇప్పుడురైతులకునిత్యం అందుబాటులో ఉంటూ పురుగుమందుల వ్యాపారం చేస్తున్నానని తెలిపారు.గ్రామ ప్రజలు, పెద్దలు, యువత తనను ఆశీర్వదించి ఇండిపెండెంట్ సర్పంచ్‌గా ఎన్నుకుంటారని తనకు పూర్తిగా నమ్మకం ఉందని సుభాన్ ఆశాభావం వ్యక్తం చేశారు.చెయ్యి చెయ్యి కలిపి మన జల్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడుదాం, మీ అందరిలో నేను ఒక్కడిని అని గ్రామస్తులను కోరారు.మహమ్మద్ సుభాన్ అందరితో ప్రేమగా, కలివిడిగా ఉంటారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నుకుంటారో, లేక ఇండిపెండెంట్ సుభాన్‌ను ఎన్నుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులు: బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టు




**నర్సంపేట డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** నర్సంపేట సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ పర్యటన సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (%దీ=ూం% ) విద్యార్థి నాయకుల అక్రమ అరెస్ట్.ప్రశ్నిస్తున్న విద్యార్థుల నాయకుల పైన అర్ధరాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,ఇదేనా ప్రజా పాలన అని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ సధిరం వినయ్ భాస్కర్, పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్,నల్ల రవీందర్ తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకు ఇంత భయం,ఇచ్చిన హామీలు నెరవేర్చమని కోరితే.. అక్రమంగా అరెస్టు చేయడమేంటి అని ప్రశ్నించారు.6 గ్యారెంటీలు హామీ అమలు చేయాలని.. లేనిపక్షంలో రానున్న రోజుల్లో విద్యార్థులు నిరుద్యోగులతో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలియజేశారు.కేసిఆర్ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే శంకుస్థాపనలు ప్రారంబొత్సవలు చేస్తున్నారు అవి.తప్ప కొత్తగా నర్సంపేట నియోజకవర్గానికి మీరు ఇచ్చిన నిధులు ఎమిలేవు అని అన్నారు.మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలోని పేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతిష్టాత్మకమైన మెడికల్ కాలేజీ తొ పాటు నర్సింగ్ కాలేజీ సైనిక్ స్కూల్ అన్ని మండల కేంద్రాల్లోఎస్ సీ, బీసీ, ఎస్ టీ మైనారిటీ గురుకుల పాఠశాలలు కళాశాలలు నర్సంపేట పట్టణంలో అన్ని వర్గాల విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు తిసుకొని వచ్చి ఈరోజు నర్సంపేట నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తిర్చిదిద్దినటువంటి ఘనత మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డిది అని అన్నారు.

# ట్రెంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి అంజాద్ ఖాన్ రాజీనామా

**చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ నిర్ణయం.!**





**చెన్నారావుపేట డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి) :**చెన్నారావుపేట మండలం తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అంజాద్ ఖాన్, తాను ప్రస్తుతం నిర్వహిస్తున్న ట్రెంగా (తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు పేర్కొంటూ, అంజాద్ ఖాన్ తన రాజీనామా లేఖను వరంగల్ జిల్లా ట్రెంగా అధ్యక్షుడికి సమర్పించినట్టు తెలిపారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

**ఎస్ ఐ ముత్యం రాజేందర్**




**రాయపర్తి డిసెంబర్ 5 ప్రజాజ్యోతి:**గ్రామపంచాయతీ 02 వ సాధారణ ఎన్నికలు2025 నేపథ్యంలో రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్ హెచ్చరించారు.మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువత ఈ విషయాన్ని గమనించాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.మండలంలోని అన్ని గ్రామాల వాట్సప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఎక్స్ లలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవద్దని సూచించారు.రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసినా, కించపరిచేలా మాట్లాడినా, రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు.మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీస్ శాఖకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవం 2025 వేడుకలు



**హనుమకొండ డిసెంబర్ 5(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను శుక్రవారం ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి సత్య శ్రీ, కార్యాలయ ఉద్యోగులు, ఎన్సిసి కెడెట్లు శుక్రవారం కలిశారు. ఎన్సిసి క్యాడేట్స్ ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు అంకితమైన సైనికుల కుటుంబాల సహాయానికి ఈసారి ఎక్కువ మొత్తంలో విరాళాలు సేకరించి సహకరించాలని, శత్రు దేశాల నుండి మన దేశాన్ని రక్షిస్తున్నటువంటి మనసైనికులకు ఎంత విరాళాలు ఇచ్చిన తక్కువేననిపేర్కొన్నారు.తర్వాత ఎన్ సి సీ కేడేట్లు ఐదు జట్లుగా విడిపోయి పట్టణంలోని ప్రధాన కూడళ్లు, జన సందోహ మార్గాల్లో వ్యాపార సంస్థలలో దుకాణాలలో ప్రయాణికులకు విరివిగా స్టిక్కర్లను చొక్కాలకు అతికించి విరాళాలు సేకరించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎస్ సత్య శ్రీ, కార్యాలయ సిబ్బంది మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ఆదరించి సర్పంచ్‌గా గెలిపించండి

**గణపురం గ్రామాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం-కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధికా శ్రీనివాస్**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 5:**
ఆదరించి సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ బలపరిచిన గణపురం సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధికా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన సర్పంచ్ గా ఆశీర్వదించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల సైడు కాలువల నిర్మాణం అన్ని కాలనీలకు తాగునీటి సౌకర్యం మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని వారికి సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.



# చెల్పూర్ సిపిఐ వార్డు మెంబర్లుగా ఇద్దరు నామినేషన్

**పార్టీ ఆదేశాలతో విత్ డ్రా చేసుకున్న తిరుపతి**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 5:**
భూపాలపల్లి నియోజకవర్గం లోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయితీ వార్డు సభ్యులుగా పార్టీ ఆదేశాలతో 10,11 వార్డులలో నామినేషన్ వేయడం చేయడం జరిగిందని, 10వ వార్డు మెంబర్ గా మెట్టు రాజనర్స్ పోటీలో ఉన్నారు. అదేవిధంగా 11 వార్డులో నామినేషన్ వేసిన దోర్నాల తిరుపతి పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా తిరుపతి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. పార్టీ ఆదేశాల మేరకు నిర్ణయాన్ని స్వీకరించిన సందర్భంగా జిల్లా పార్టీ తరపున దోర్నాల తిరుపతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ 10వ వార్డు సభ్యులుగా కొనసాగుతున్న మెట్టు రాజనర్సను,11 వార్డులో పొత్తులో భాగంగా పోటీ చేస్తున్న రెండు వార్డుల అభ్యర్థులను కార్మికులు, ఓటర్లు అధిక మెజారిటీతో




గెలిపించాలని సిపిఐ జిల్లా సమితి నాయకులు మోట పలుకుల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి గురుజపెల్లి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు





**నర్సంపేట డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):**
నర్సంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ సమస్యల పైన, నిలిచిపోయిన అభివృద్ధి పనుల పైన, రద్దు చేసిన నిధుల గురించి బహిరంగ లేఖా విడుదల చేయడం జరిగింది. స్థానిక



ఎమ్మెల్యే గాని ప్రభుత్వం గాని బహిరంగ లేఖా కు ఎలాంటి సమాధానం చెప్పలేక పోలీసులతో ఈరోజు హౌస్ అరెస్టు చేయించడం జరిగింది..ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తూ బహిరంగ సభలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను నియోజవర్గ వ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను..గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల నిర్వహిస్తున్న ప్రభుత్వం మూడో దశ నామినేషన్ చివరి రోజున మా పార్టీ శ్రేణులను నాయకులను అభ్యర్థులను అరెస్టులు చేపిస్తూ నామినేషన్లను అడ్డుకుంటున్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదు.

# బిఆరెస్ పార్టీ లోకి చేరిన బీజేపీ జిల్లా నాయకుడు

**కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినా మాజీ ఎమ్మెల్యే గండ్ర**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 5:**
భూపాలపల్లి బిఆరెస్ పార్టీ కార్యాలయం బీజేపీ జిల్లా నాయకుడు చింతిరెడ్డి పాపిరెడ్డి భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బిఆరెస్ పార్టీ లో చేరారు అనంతరం కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినా మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి ఈ కార్యక్రమం లో బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, నాయకులు పేరాల దేవేందర్ రావు, పరుశురాంపల్లి సర్పంచ్ అభ్యర్థి ఉడుత సాంబయ్య యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 5:**
శనివారం రోజు 11కేవీ గొల్లపల్లి ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యానం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

# ఈనెల 7న గణపురంలో మహా దివ్య పడిపూజ

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 5 ఈనెల 7:** ఆదివారం గణపురం మండల కేంద్రంలో అయ్యప్ప మహా దివ్య పడిపూజ నిర్వహించనున్నారు . శ్రీ శ్రీ పద్మనాభ గురుస్వామి ఆధ్వర్యంలో యామ సుధీర్ నారికేల గురు స్వామి(18 వ మెట్టు) ఈ నారి కేల మహా దివ్య పడిపూజను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నారు ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులు భారీ ఏర్పాట్లు మహా దివ్య పడి పూజకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# ఏసిబి కి చిక్కిన అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

**- అదనపు కలెక్టర్ తో పాటు ఏసీబీ వలలో మరో ఇద్దరు ఉద్యోగులు**

**- ఓ పాఠశాల లైసెన్స్ రెన్యువల్ కోసం డబ్బులు డిమాండ్**

**హనుమకొండ, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**ఇంచార్జీ డీఈవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ ఓ ప్రైవేట్ యాజమాన్యాన్ని లైసెన్స్ రెన్యువల్ కోసం డబ్బులు డిమాండ్ చేశారు. ఆ పాఠశాల యాజమాన్యం ఏసిపి ని ఆశ్రయించి రెడ్ హ్యాండెడ్ గా పట్టించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఏసీబీ దాడుల్లో ముగ్గురు అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడ్డారు. అదనపు కలెక్టర్ తో పాటు మరో ఇద్దరు అధికారులు పట్టు బడ్డారు. గురువారం వీరిని ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పాఠశాల అనుమతులకు సంబంధించి రూపాయలు 1 లక్ష లంచం డిమాండ్ చేసి, అందులో రూ. 60,000 తీసుకుంటున్న సమయంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి (డిఈఓ ఇన్‌చార్జిగా కూడా పనిచేస్తున్నారు)ను వారి అదనపు కలెక్టర్ కార్యాలయంలోనే ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసులో విద్యాశాఖకు చెందిన ఇద్దరు సిబ్బంది గౌస్, మనోజ్ లను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుంది. ముగ్గురిని ఏసీబీ అధికారులు కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో విచారించి అదుపులోకి తీసుకున్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నేత నిర్మల

**రాయపర్తి డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారంబీఆర్ఎస్ పార్టీ లో చేరిన బీజేపీ నాయకులు నేతవత్ నిర్మల నరేష్ కండువా కప్పి ఆహ్వానించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డిరాయపర్తి మండలం జెతురం తండా గ్రామంలోబీజేపీ ముఖ్య నాయకులు నేతవత్ నిర్మల నరేష్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ ఆదేశాల మేరకు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన జాటోత్ అనిల్ ను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన గ్రామ పార్టీ అధ్యక్షులు మన్సుర్ నాయక్ఈ కార్యక్రమంలో జెతురం తండా నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా నేతవత్ నిర్మల నరేష్ఎన్నుకున్నట్లు తెలిపారు.



# సర్పంచ్ ఎలక్షన్లో ఓటమి భయం పట్టుకున్న మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలోని గోవిందరావు పేట మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో ఎలక్షన్లో ప్రచారంలో రాష్ట్ర మంత్రి పాల్గొన్న పర్యటన నిదర్శనం. కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలు తీర్చే పనిలో నిమగ్నం కావాల్సిన మంత్రి స్వయంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి రంగంలోకి దిగడం ప్రజలను సైతం ఆశ్చర్యపరుస్తుంది ఎలాగైనా గోవిందరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కైవసంచేసుకోవాలని మంత్రి సీతక్క ఇప్పటికే పలు దపాలు మండలకేంద్రంలో ఇప్పటికే వచ్చి నాయకులకు కార్యకర్తలకు ఆదేశాలుజారీచేసిందనిఅక్కడిప్రజలు చెప్పుకుంటున్నారు.సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యంగా గోవిందరావుపేటలో మంత్రి తన అధికార బలాన్ని ఉపయోగించి ఎలాగైనా గోవిందరావుపేట సర్పంచ్ అభ్యర్థి కిరణ్ కుమార్ ను ఓడించాలని లక్ష్యంతో రాష్ట్రంలో ఏమంత్రి తిరగని విధంగా గోవిందరావుపేట సర్పంచ్ అభ్యర్థిపై కేంద్రీకరించడం ఏమిటని ప్రశ్నించుకుంటున్నారు.మంత్రి సీతక్క వచ్చిన సందర్భంగా గోవిందరావుపేట సస్య శ్యామలం చేస్తానని కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తానని చెప్తుంది కానీ రెండున్నర సంవత్సరాల అధికారంలో ఇవన్నీ గుర్తుకు రాలేదని ప్రజలు అనుకుంటున్నారు.సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి సేవ చేస్తారో వారికే ఓటు వేస్తారు అనే విషయాన్ని మంత్రి గ్రహించకపోవడం కూడా విడ్డూరంగా ఉందని,అధికార బలంతో ప్రజలను గెలవలేరనే సంగతి మర్చిపోతున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు అమలు చేస్తే బాగుండేది.కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్నా మహిళలకు ఇస్తామన్న 2500,పింఛన్లు పెంచుతామన్న హామీ, 6 గ్యారంటీలు ఏవి అమలు చేయకుండా ఇచ్చిన హామీల మీద శ్రద్ధ పెట్టకుండా సర్పంచ్ అభ్యర్థులను గెలిపించు కోవడానికి ప్రయత్నించడంవిడ్డూరంగా ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారు.

## కలెక్టరేట్ సబ్ స్టేషన్ లో అదనపు 5 ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ని ప్రారంభించిన

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 ( ప్రజాజ్యోతి) :** జనగామ టౌన్ 2 సెక్షన్ పరిధిలో గల కలెక్టరేట్ సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు 5 ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. గతంలో కలెక్టరేట్ సబ్ స్టేషన్ లో ఒకటే 5ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఉండగా సుమారు 80 లక్షల రూపాయలు వ్యయంతో లోడ్ షేరింగ్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించటం కోసం అదనపు పవన్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్ సంపత్ రెడ్డి, ఆపరేషన్ డిఇ లక్ష్మీ నారాయణ రెడ్డి , డి.ఈ టెక్నికల్ గణేష్ , ఏడిఈ వేణుగోపాల్



, ఏడిఈ టిఆర్ఇ శ్రీధర్, టౌన్ వన్ ఏఈ సౌమ్య, చంద్రమోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెక్కొండలో భారీగా నగదు పట్టివేత: ఎఫ్ఎస్ టీం చర్య

**నెక్కొండ డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):** ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నెక్కొండ మండలంలో అక్రమంగా తరలిస్తున్న భారీ నగదును స్వాధీనం చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలానికి చెందిన సతీష్కుమార్ అనే వ్యక్తి నుంచి ఎటువంటి ఆధారాలు లేని రూ. 4,38,000 (నాలుగు లక్షల ముప్పై ఎనిమిది వేల రూపాయల) నగదును ఎఫ్ఎస్ బృందం పట్టుకుంది.

నియమ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న ఈ నగదును అధికారులు స్వాధీనం చేసుకుని, తదుపరి చర్యల నిమిత్తం నెక్కొండ మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ వద్ద సురక్షితంగా అప్పగించినట్లు ఎఫ్ఎస్ టీం తెలిపింది.

## అద్భుతమైన శక్తికి సృజనాత్మకతకు దృఢ సంకల్పానికి ప్రతీక దివ్యాంగులు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** శారీరకంగా వికలాంగులైనా, మానసికంగా సామర్థ్యపరంగా సకలాంగులతో సమానమే అని దివ్యాంగులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జూబ్లీ ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సృజనాత్మకత, సంకల్పంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో తమ ప్రత్యేకతను చాటుతున్నారన్నారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. అన్ని మౌలిక సదుపాయాలతో రేడియాలజీ హబ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నరన్నారు. అదేవిధంగా సదరం సర్టిఫికెట్లు ఆపిల్ సిస్టంను కూడా యు.డి.ఐ.డి లో పొందుపరిచారని తెలియజేశారు. మహిళా దివ్యాంగుల సంఘాలు కూడా ఏర్పాటు అయ్యాయని అందులో సభ్యులుగా నమోదు కావాలన్నారు. జిల్లా యంత్రాంగంమొత్తం అన్ని విధాలుగా తోడుగా ఉంటుందన్నారు. మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రోత్సాహం, సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డి.డబ్ల్యూ.ఓ కోదండరాములు, దివ్యాంగుల జిల్లా కమిటీ సభ్యులు పాముకుట్ల చందు, పంతులు ప్రభాకర్, మేకల సమ్మయ్య, బోట్ల సుమతి, మట్టి కిషన్, తాళ్లపల్లి కుమార్, రావుల సత్యనారాయణ, దివ్యాంగుల సంక్షేమ సంఘ నాయకులు, దామెర రమేష్, వెల్ఫేర్ అసోసియేషన్ సయ్యద్ మున్నావర్, సి.డి.పి.వో సత్యవతి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**ఖానాపూర్/డిసెంబర్ 5(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని 21 గ్రామపంచాయతీలకు నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నేటితో ముగిసింది. ఈ క్రమంలో ఎన్నికల పరిశీలకులు బాలమ్మయాదేవి, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి బుధరావుపేట, ఖానాపూర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ స్థానాలకు అభ్యర్థులు దాఖలు ప్రక్రియ, అధికారుల స్వీకరణ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు. నేటితో చేపట్టనున్న స్క్రూటీని, అభ్యంతరాల స్వీకరణ, ఉపసంహరణ తుది జాబితా ప్రకటన ఏర్పాట్లపై పలు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో అద్వైత, ఎస్సై రఘుపతి తదితరులు ఉన్నారు.

## మూడో విడత నామినేషన్ల ప్రక్రియ





**కన్నాయిగూడెం డిసెంబర్ 5( ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో మూడో విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైందిరోజునశుక్రవారంరోజుతోముగుస్తున్నసందర్భంగాపదకొండుగ్రామపంచాయతీలకు గాను శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు 51 సర్పంచ్ నామినేషన్లు 126 వార్డు మెంబర్ల నామినేషన్లు వేసినట్లుగా అధికారులు తెలిపారు.నామినేషన్ల ప్రక్రియ లాస్ట్ రోజు కావడంతో పూర్తి వివరాలు మరి కొన్ని గంటల్లో వివరిస్తామని అధికారులు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి హౌస్ అరెస్ట్

**నర్సంపేట డిసెంబర్ 5 నర్సంపేట డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** నర్సంపేట నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు వస్తున్న క్రమంలో బీజేపీ నేతల హౌస్ అరెస్ట్ లు చెయ్యడం దారుణం బీజేపీ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకు కాంగ్రెస్ మంత్రుల కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోంది. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ కు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లకుండా ఇలా గృహ నిర్బంధం చేయడం సరికాదు అని అన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన నర్సంపేట ప్రజానీకం

### హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో నర్సంపేటకు చేరుకున్న సీఎం

### పుష్ప గుచ్ఛాలు, పూలమొక్కలతో స్వాగతం పలికిన మంత్రులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్యేలు




**నర్సంపేట, 5 డిసెంబర్, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి వరంగల్‌జిల్లానర్సంపేటకుశుక్రవారం చేరుకున్నారు. హైదరాబాద్ నుండి హెలిక్యాప్టర్ లో నర్సంపేట పరిధిలోని బంజారా భవన్ వద్ద ఏర్పాటు చేసిన హెలీపాడ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్కనర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, తదితరులు పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు. హెలిపాడ్ వద్ద నుండి నర్సంపేటలోని వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు, ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి బయలుదేరారు.




# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించండి

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,

**శాయంపేట డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తో పెద్దకోడపాక కేంద్రంలో నామినేషన్ వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని అన్నారు. నిజాయితీ నిబద్ధతతో పనిచేసి, అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలలో కూడా మండలానికి అధిక ప్రాధాన్యత నిచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లా



చక్రపాణి మామిడిపల్లి సాంబయ్య డిటి రెడ్డి అరికెల్ల సుధాకర్ ఏనుగుల శిరీష అశోక్ కుమారస్వామి రవీందర్ సదయ్య రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ ప్రక్కనే బహిరంగ మద్యపానం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**ధర్మసాగర్, డిసెంబర్05( ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న వైన్ షాప్ పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవించడం సాధారణంగా మారింది. వైన్స్ కు వచ్చే కస్టమర్లు వాహనాలను ఎక్కడ బడి అక్కడే పార్క్ చేసి వెళ్తుండటంతో ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.



బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేయడం నిషేధమై ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు రంగంలోకి దిగి వైన్స్ షాప్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని, బహిరంగ మద్యపానం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్ కు ప్రత్యేకంగా స్థలం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# మోషన్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు సన్మానం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05,(ప్రజా జ్యోతి):** మోషన్ ఐఐటీ%-%నీట్ కాలేజీ హనుమకొండ బ్రాంచ్‌లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో టాప్%-%10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు షీల్డులు, మెమెంటోలు మరియు ఉచిత విద్య కోసం అగ్రిమెంట్ బాండ్లను కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అందజేశారు. టెస్ట్‌లో ర్యాంకులు సాధించిన వారికి 40% ఫీజు రాయితీ కల్పిస్తున్నట్టు తెలిపారు. ఐఐటీ, నీట్ కోచింగ్‌లో కోటా సీనియర్ అధ్యాపకులతో ప్రమాణమైన బోధన అందిస్తామని చెప్పారు. అడ్మిషన్ల కోసం 9703000850/851/852 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది

### బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ

**శాయంపేట డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:** స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసమే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన డ్రామాలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు బదులు రాక్షస పాలన నడుస్తుందని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో సీఎం పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 6 గంటలకు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారన్నారు. బి ఆర్ఎస్ పార్టీ విద్యార్థి యువజన నాయకులను అరెస్టులు చేయడం సరైనది కాదని ఇది రాష్ట్రంలో తుగ్లక్ పాలనకు నిదర్శనమని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఎలా చేస్తావు, కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల కోడ్ వర్తించదా అని ప్రశ్నించారు. రాబోయే మూడేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి అక్కడ అభివృద్ధి ఆగిపోయిందని కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర బాగానా నిలిపారని ఇప్పుడు అటువంటి పరిస్థితులులేవని గుర్తుచేశారు.




# ఆర్థిక సహాయం అందజేత

**శాయంపేట డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :** మండలం పత్తిపాక గ్రామానికి చెందిన పద్మశాలి పరపతి సంఘం సభ్యులు గుండా బాబురావు గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న సంఘం సభ్యులు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచి సంఘం తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కందగట్ల పరమాత్మ,మాజీ అధ్యక్షులు కందగట్ల ప్రవీణ్ కుమార్,ప్రకాశం,తిరుపతి, గుర్రం రమేష్, కందగట్ల రాజమొగిలి, సూర్యనారాయణ,బంక ప్రవీణ్, కందగట్ల హరికృష్ణ,నరహరి,శ్రీధర్,వెంకటేష్, కుసుమ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# వేయి స్తంభాల దేవాలయం కళ్యాణ మండపం పునరుద్ధరణ

**హనుమకొండ నవంబర్ 05(ప్రజాజ్యోతి):** చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం కళ్యాణ మండపం పునరుద్ధరణ లో భాగంగా ఐదు శాతం మిగిలిపోయిన పనులను నవంబర్ 29వ తేదీన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి వేయి స్తంభాల దేవాలయం సందర్శించి కేంద్ర పురావస్తు శాఖ అధికారులను మందలించిన విషయాన్ని విధితమే. సంబంధిత అధికారులు ఈరోజు మిగిలిన ఐదు శాతం పనులను పూర్తి చేయడానికి పనులను ప్రారంభించారు దక్షిణ ప్రాంతంలో మిగిలి ఉన్న కళ్యాణ మండప పైభాగం పూర్తి చేయడానికి మరియు కళ్యాణ మండప లోపలి భాగంలో నాట్యమండపం ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించారు సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఎం. మల్లేశం, ఇంజనీర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు కిషన్ రెడ్డి ఆదేశంతోనే ఈ పనులు చేయడం జరుగుతున్నది. పద్మాక్షి అమ్మవారి దేవాలయం పక్కన ఉన్న స్టాక్ యార్డ్ నుండి నంబరింగ్ ప్రకారంగా గ్రానైట్ రాతి స్తంభాలను తరలించడం జరుగుతున్నది...



# 508 కోట్ల 84 లక్షల వ్యాయాతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి








**నర్సంపేట డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి).:** నర్సంపేట రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి శుక్రవారం నర్సంపేట పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొనడానికి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మంత్రులు ఇతర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలసి ఈరోజు సుమారు రూ.508 కోట్ల 84 లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.రూ. 56.40 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి నెక్కొండ హెచ్ఎం రోడ్డు 2ఎల్ ఓపీఎస్ / 4ఎల్ లైన్ల రహదారికురూ. 82.56 కోట్లతో హనుమకొండ -నర్సంపేట- మహబూబాబాద్ హెచ్ఎం రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుకు నర్సంపేటలో రూ. 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు,రూ.130.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల మరియు వసతి గృహముల నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు, నర్సంపేట పట్టణంలో రూ. 20.కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు,రూ.17.28 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి పాకాల హెచ్ఎం రోడ్డు 2ఎల్ ఓపీఎస్ లైన్ల పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.





## ధూప దీప నైవేద్య అర్చకుల సమస్య పరిష్కరించకపోతే డిసెంబర్ 8 నుండి నిరసన

**తెలంగాణలో 2630 అర్చకులకు గత మూడు నెలలుగా గౌరవ వేతనాలు నిలిచివేత**

**మండల ధూప దీప నైవేద్య సంఘం అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 6700 మంది ధూప దీప నైవేద్య అర్చకులలో గత నెలలో జరిగిన రెండు విడుదలుగా కొంతమంది అర్చకులకు మాత్రమే రూ? 10,000 చొప్పున గౌరవ వేతనం ప్రభుత్వం విడుదల చేసింది. ఇంకా సుమారు 2630 మంది అర్చకులకు ఈ వేతనాలు అందకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై దేవదాయ శాఖ హెడ్ ఆఫీస్ తో పలుమార్లు సంప్రదించినప్పటికీ సాంకేతిక సమస్యలు రెండు రోజుల్లో విడుదలవుతుంది. వారం రోజుల్లో పూర్తవుతుంది ఇటువంటి సమాధానాలు మాత్రమే అందుతున్నాయి. అయితే ఇప్పటివరకు సమస్యకు ఎటువంటి పరిష్కారం లభించలేదు. గత మూడు నెలలుగా వేతనం లేక అర్చకులు, కుటుంబ పోషణలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనాలు విడుదల చేయాలని అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలాబాదు వాసుదేవ చర్మ డిమాండ్ చేశారు. అలాగే (08/12/2025) సోమవారం నాటికి కూడా సమస్య పరిష్కరించబడినట్లయితే ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు నిరసన కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

## అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

**- బిఆర్ఎస్ ఆత్మకూరు సర్పంచ్ అభ్యర్థి పాపని రూపా దేవి నామినేషన్ దాఖలు**






**ఆత్మకూరు, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అవకాశం ఇవ్వండి అని బిఆర్ఎస్ ఆత్మకూరు సర్పంచ్ అభ్యర్థి పాపని రూపా దేవి పేర్కొన్నారు. శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పాపని రూపా దేవి మాట్లాడుతూ.. నామినేషన్ ప్రక్రియలో సహకరించిన బిఆర్ఎస్, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో పాపని రూపా దేవి తమకు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలిచిన టిఆర్ఎస్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవ లక్ష్యాలతో ఈ ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, నాయకుల మద్దతుతో ప్రజా సేవలో మరింత చురుకుగా పనిచేస్తానని రూపా దేవి రవీందర్ నమ్మకం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల జాబితా విడుదల

**ధర్మసాగర్ డిసెంబర్ 5 ( ప్రజజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ధర్మసాగర్ మండల సర్పంచ్ అభ్యర్థుల జాబితాను ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. అభ్యర్థుల జాబితా కింది విధంగా ఉంది. సోమదేవరపల్లి బీసీ జనరల్ దేవారి నరసయ్య, ధర్మసాగర్ ఎస్ సి మహిళ మాచర్ల జ్యోతి, ఎలుకుర్తి బిసి జనరల్ నరిశెట్టి సుధాకర్, నర్సింగరావు పల్లె బీసీ మహిళ యాద శోభారాణి, పెద్ద పెండ్యాల జనరల్ తోట నాగరాజు, కరుణాపురం జనరల్ మహిళ రాజారపు సుజన, ధర్మపురం జనరల్ మహిళ మునిగాల మమత, మల్లక్ పల్లి ఎస్సీ జనరల్ గిన్నారపు లత, రాయగూడెం ఎస్సీ జనరల్ కలకొల్ల మహేష్, కాష గూడెం బీసీ జనరల్ సయ్యద్ సత్తార్, జానకిపురం జనరల్ భీమ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, క్యాతం పెల్లి ఎస్సీ జనరల్ గంగారపు బాలస్వామి, కేశవ నగర్ జనరల్ మహిళ గంగారపు జయ, సాయిపేట ఎస్సీ మహిళ సోంపల్లి లక్ష్మి, ముప్పారం బీసీ మహిళ గుంటి పెల్లి రేణుక, నారాయణగిరి జనరల్ మహిళ పుట్ట రేణుక, తాటికాయల జనరల్ మహిళ పెసరు రాజేశ్వరి, దేవనూరు జనరల్ రాజు గారి రఘు, రాపాక పల్లె జనరల్ కందుకూరి సుధాకర్ లను పార్టీ అభ్యర్థులుగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు.

## సర్పంచ్ అభ్యర్థిగా 'ఏరుకొండ' నామినేషన్

**ఆత్మకూరు, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఏరుకొండ రజని రవీందర్ గౌడ్ ఆత్మకూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ప్రతి ఒక్కరూ నన్ను దీవించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ సమస్యల పైన పోరాడి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అని అన్నారు.



# ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకం

-ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు

-మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం



**హనుమకొండ: డిసెంబర్5(ప్రజాజ్యోతి) :** ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు అన్నారు.పంచాయతీ ఎలక్షన్స్ లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వ హించడమైనది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హనంకొండ జిల్లా సాధారణ పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సాధారణ పరిశీలకులు ఎలక్షన్ కమిషన్కు కన్నుల వంటి వారు అని , వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను చూస్తుందని తెలిపారు. సాధారణ పరిశీలకులు సూక్ష్మ పరిశీలకుల ద్వారానే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని తెలిపారు. అందువల్ల సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి, ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరుగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారు చేయాలని, అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉపసర్పంచ్ ఎన్నిక మొదలగునవి ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి తగు నివేదికలను సాధారణ పరిశీలకులకు అందించాలని, ఒకవేళ ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియలో నిబంధనలను పాటించకపోవడం లేదా ఏవైనా అవాంతరాలు ఏర్పడినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి, 70 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడమైనదని తెలిపారు. వీరు మూడు దశలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ తమ విధులను నిర్వర్తించి సరిగా రిపోర్టును అందజేయాలని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, మాస్టర్ ట్రేట్నర్స్ సుధాకర్ రెడ్డి ,రవి, శ్రీనివాస్ స్వామి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా

- ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా - నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత

- నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది - నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు

**వరంగల్,డిసెంబర్5:** ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహారావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్తో సమంగా వరంగల్ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికి రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్



**హన్మకొండ డిసెంబర్5(ప్రజాజ్యోతి):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎల) ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చినఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆర్డీఓ రాథోడ్ రమేష్,ఎన్నికల పర్యవేక్షకులు జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ వి శ్రీనివాస్, శ్యామ్ సుందర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు నూతన భవనాన్ని పరిశీలించిన నాయకులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05,(ప్రజా జ్యోతి):** జిల్లా మున్నూరు కాపుల నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ?7 కోట్ల రూపాయల నిధులు తో పనులకు శ్రీకారం చుట్టింది. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, కాపు పెద్దలు కటకం పెంటయ్య, రాష్ట్ర కాపు నాయకులు ఇ.వి. శ్రీనివాస్ రావు, సూపర్వైజర్ లక్ష్మణ్ తో కలిసి నిర్మాణ పనులను పరిశీలించి, భవన నిర్మాణ పురోగతిపై సమగ్రంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో మాడిశెట్టి రాజకుమార్, అనిల్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# నేడు టౌన్ 3 సెక్షన్ విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్ , డిసెంబర్05, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణము లో 11 కేవి గాంధీనగర్ ఫీడర్ పై చెట్ల కొమ్మల తీసివేసే కారణముగా ఈ క్రింది ఏరియాలలో నేడు 2025 డిసెంబర్06 శనివారం రోజున తీన్ కని చౌరస్తా,పెద్ద మసీదు, కటికే వాడ ,మంచి నీళ్ళ బావి,ఇస్లాం పుర, గాంధీనగర్, తెనుగువాడ,దగ్గులమ్మ గుడి,ఉస్మాన్ పుర,మహబూబ్,రహ్మత్ పుర,జెండా మహిళ,ప్యారా బాయ్, గోరేమియా, ఖిలాగడ్డ, తులసినగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా లో ఉదయం9:30 గంటల నుండి 11:30 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంది. కావున వినియోగదారులు గమనించి సహకరించ గలరు అని కె . గంగారం డివిజనల్ ఇంజినీర్. జగిత్యాల వారు తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు సహరించగలరని కోరారు.